క్లుప్తంగా

జాబ్‌మేళా రేపు

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 23న జేకేసీ ఆధ్వర్యంలో ఐసీఐసీఐ బ్యాంక్ జాబ్‌డ్రైవ్‌ను నిర్వహించనున్నారని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎల్‌బీ శర్మ తెలిపారు. ఏదైనా డిగ్రీలో 60 శాతంతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని పేర్కొన్నారు. ఈ జాబ్‌మేళాకు వచ్చే విద్యార్థులు తప్పనిసరిగా పదో తరగతి సర్టిఫికెట్స్, ఇంటర్, డిగ్రీ మార్కుల లిస్టు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, బయోడేటా తీసుకుని హాజరుకావాలని కోరారు. వివరాల కోసం 94412 30384 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఉద్యోగ ఇంటర్వ్యూలు

వాకాడు: వాకాడు ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్, సిడాప్ ఆధ్వర్యంలో పలు కంపెనీలు ఉద్యోగ ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. ఎంపీడీఓ గోపీనాథ్ పాల్గొని మాట్లాడుతూ ఇంటర్వ్యూలకు మండలంలోని నిరుద్యోగ యువతీయువకులు 51 మంది హాజరయ్యారన్నారు. అందులో అర్హులు 26 మందిని ఎంపిక చేశామని చెప్పారు. జిల్లా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ గణేష్ పాల్గొన్నారు.

నృత్య కళాకారులకు గుర్తింపు



ప్రతిభ కనబరిచిన కళాకారులు

గూడూరు: గూడూరుకు చెందిన పొన్నలూరు వీరరాఘవరెడ్డి సంగీత, నృత్య పాఠశాల, శివ లలిత భరతనాట్య కళాక్షేత్రం కళాకారులు ఈనెల 18 నుంచి మూడురోజుల పాటు కర్ణాటకలోని హంపిలో సిటిజన్ వెల్ఫేర్ ఫోరం నిర్వహించిన జాతీయస్థాయి నృత్య పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీకృష్ణదేవరాయల వంశస్తురాలు లలితరాణి చేతులమీదుగా బహుమతులు అందుకున్నారని నృత్య గురువు పిండి మల్లిక తెలిపారు.

కంటి వైద్యశిబిరం ప్రారంభం



వైద్యశిబిరంలో సర్పంచ్ సురేష్

సైదాపురం: కలిచేడు గ్రామంలో మంగళవారం ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ స్వర్ణ భారత్ నేత్ర వైద్య కేంద్రం వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని సర్పంచ్ కె సురేష్ ప్రారంభించారు. శిబిరంతో కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జిలానీబేగ్, మాజీ ఎంపీటీసీ గుమ్మడి వీరాస్వామి. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.


ఉపాధి కూలి రూ.257 తగ్గకూడదు



కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

దొరవారిసత్రం: ఉపాధి పనులు చేసే ప్రతి కూలీ రోజుకు రూ.257 కూలి తగ్గకుండా సంబంధిత అధికారులు పనిచేయించాలని ఎంపీడీఓ సింగయ్య అన్నారు. ఆయన నేలపట్టు, మైలాంగం ప్రాంతాల్లో జరుగుతున్న ఉపాధి పనులను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూలీలు రోజుకు నాలుగు గంటలైనా పనిచేస్తేనే గిట్టుబాటు కూలి వస్తుందని కూలీలకు ఈ సందర్భంగా సూచించారు. అదేవిధంగా పని కొలతలు, మార్కింగ్‌పై అవగాహన కల్పించారు. పని ప్రదేశంలోనే మస్టర్, ప్రతిరోజూ కూలీల పని కొలతలు ఇచ్చే విషయంలో ఎఫ్ఏలు, టీఏలు నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎంపీడీఓ హెచ్చరించారు.

ఉత్తమ సేవలకు సత్కారం



డిజిటల్ అసిస్టెంట్‌ను సత్కరిస్తున్న నేతలు, సిబ్బంది

చిల్లకూరు: సచివాలయంలో ఉత్తమ సేవలు అందించిన డిజిటల్ అసిస్టెంట్‌ను మంగళవారం సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నేతలు ఘనంగా సత్కరించారు. నెలబల్లిరెట్టపల్లి సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేసే బిల్లు శ్రీనివాసులను ఘనంగా సత్కరించారు. డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ఉత్తమ సేవలు అందించిన వారిని ఎంపిక చేసి జనవరి 26న గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ పురస్కారాలను అందించారని తెలిపారు. ఇందులో భాగంగా డిజిటల్ అసిస్టెంట్ శ్రీనివాసులను వైఎస్సార్‌సీపీ నేతలు, ప్రజాప్రతినిధులు, సహచర సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. పంచాయతీ కార్యదర్శులు, రవి, శ్యామల, నేతలు కట్టా రవీంద్రరెడ్డి, అన్నంరెడ్డి రమేష్‌రెడ్డి, కనపర్తి దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

ఓజిలి: రాష్ట్రంలో కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఓజిలి పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గృహసారథులకు దిశానిర్దేశం చేశారు. ముందుగా ఓజిలి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేను స్థానిక నాయకులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో 95 శాతానికిపైగా అమలుచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఆపార్టీ వారికి మాత్రమే జన్మభూమి కమిటీల ద్వారా సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక సీఎం వలంటీర్, సచివాలయ వ్యవస్థలు ఏర్పాటు చేసి వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు ద్వారా పేదవిద్యార్థులు లబ్ధిపొంది ఉన్నతంగా ఎదిగారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీటవేసిందన్నారు. గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్లి సీఎం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. గృహసారథులు ప్రతి లబ్ధిదారునితో నేరుగా మాట్లాడి జగనన్న స్టిక్కర్‌ను వారి ఇంటి తలుపులకు అంటించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోన్ నంబర్‌కు మిస్డ్‌కాల్ చేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మళ్లీ గెలిపించేలా గృహసారథులు కృషి చేయాలని తెలిపారు. జేసీఎస్ మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, ఎంపీపీ అరుణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రవీంద్రరాజు, ప్రధానకార్యదర్శి బాబురెడ్డి, కార్యదర్శులు దేశిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, పాదర్తి హరనాథ్‌రెడ్డి, కుందాం, కురుగొండ పీఏసీఎస్ అధ్యక్షుడు రాజారామిరెడ్డి, శోభారాణి, నేతలు ఉచ్చూరు హరనాథ్‌రెడ్డి, సుబ్బారావుయాదవ్, వెంకట్‌రెడ్డి, వెంకటసుబ్బరాజు, కె.దామోదర్‌రాజు, వైస్ ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ, ఏఎంసీ డైరెక్టర్లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రచారం



చిల్లకూరు గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల నేతల ప్రచారం

చిల్లకూరు: వైఎస్సార్‌సీపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీచేస్తున్న పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డికి పలు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ప్రకటించి మండలంలోని పలు పాఠశాలల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. వల్లిపేడు గ్రామానికి చెందిన పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నెల్లూరులోని రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడిగా ఉంటూ పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా చంద్రశేఖరరెడ్డిని ఎంపిక చేశారు. దీంతో చంద్రశేఖరరెడ్డిని పలు ఉపాధ్యాయ సంఘాలు బలపరుస్తూ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసారు. ఈ క్రమంలోనే మండలంలోని అన్ని పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వైఎస్సార్ టీఎఫ్, పీఆర్‌టీయూ నాయకులు ఉపాధ్యాయులకు కరపత్రాలను అందించి మొదటి ప్రాధాన్యత ఓటును చంద్రశేఖర్‌రెడ్డికి వేయాలని అభ్యర్థించారు.

నేటి నుంచి చెంగాళమ్మ మహాకుంభాభిషేకం

సూళ్లూరుపేట: పట్టణంలో వెలసిన చెంగాళమ్మ పరమేశ్వరీ ఆలయంలో అమ్మవారి సువర్ణ విమాన గోపుర శిఖర ప్రతిష్ఠ, మహాకుంభాభిషేక మహోత్సం కార్యక్రమాన్ని నేడు బుధవారం నుంచి మూడు రోజులు పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి–ప్రశాంతి దంపతులు అమ్మవారి విమానగోపురానికి బంగారు తాపడం చేసిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, ఈఓ ఆళ్ల శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షణలో కుంభాభిషేకం కార్యక్రమాలను నిర్వహించేందుకు అంతా సిద్ధం చేశారు. బుధవారం ఉదయం 9 నుంచి విఘ్నేశ్వరపూజ, శైవశుద్ధి మహాపుణ్యాహవాచన, పంచగవ్య ప్రాశన, రక్షానిధి, దీక్షా స్వీకరణ, శాలబలి, యాగశాల ప్రవేశం అస్త్రార్చన, అఖండస్థాపన, యంత్ర ఉదయం 10 గంటలకు గ్రామోత్సవాన్ని నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలనుంచి మళ్లీ వివిధ పూజలు నిర్వహించనున్నారు. గురువారం ఉదయం విఘ్నేశ్వరపూజ, కైలాస మండపారాధన, త్రిశూలపూజ, సాయంత్రం యాగశాలార్చన ప్రధాన కుంభస్థాపన, పుష్పాధివాసం, వస్త్రాదివాసం, పంచశయ్యాదివాసం, చతుర్వేద పారాయణం, పురాణ పఠనం, అంగహోమం, ప్రత్యంగహోమం, చెంగాళమ్మ మూల మంత్రహోమం, శాలాంగహోమాలను నిర్వహించనున్నారు. శుక్రవారం ఉదయం 7.30 గంటల నుంచి 8.27 గంటలకు వేమిరెడ్డి దంపతులు సువర్ణ విమానగోపుర శిఖర ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ మూడు రోజులు పాటు లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కూడా ఏర్పాట్లు చేశారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎంపిక



నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

వెంకటగిరి: వెంకటగిరి యూటీఎఫ్ శాఖ నూతన కార్యవర్గం ఎంపిక స్థానిక ఆ యూనియన్ కార్యాలయంలో మంగళవారం యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిటీ నూతన అధ్యక్షురాలుగా డి జగదీశ్వరి, సహ అధ్యక్షుడుగా పి శ్రీరాములు, వి ప్రసూన, ప్రధాన కార్యదర్శిగా కె. ఆదినారాయణ, కోశాధికారిగా ఎం రమణయ్య, గౌరవ అధ్యక్షులుగా కె ఉదయ్‌కుమార్ ఎంపికయ్యారు. ఎన్నికల పరిశీలకుల ఏవీ గీతాంజలి పాల్గొనారు.

మర్యాదపూర్వక కలయిక



రాంకుమార్‌రెడ్డిని కలిసిన మేరిగ మురళీధర్



వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసిన మేరిగ

గూడూరు: ఉమ్మడి నెల్లూరు జిల్లా నుంచి స్థానిక సంస్థల కోటాలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమితులైన మేరిగ మురళీధర్ మంగళవారం స్టేట్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్, వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా రాజ్యసభ సభ్యులు, నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు.

● వేడుకగా చక్రస్నానం



నాయుడుపేటటౌన్: నాయుడుపేట స్వర్ణముఖి నది ఒడ్డున వెలసిన ప్రసూనాంభ సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు మంగళవారం రాత్రి పార్వతి పరమేశ్వరుల నగరోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయం వద్ద స్వామి, అమ్మవార్లకు వసంతోత్సవాన్ని వేదపండితులు భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామివార్ల ఉత్సవ విగ్రహాలు, త్రిశూలాలను ఊరేగింపుగా స్వర్ణముఖి నది వద్దకు తీసుకెళ్లి చక్రస్నానం చేయించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి పార్వతీ పరమేశ్వర్ల ఉత్సవమూర్తులను పూలతో ప్రత్యేకంగా తయారు చేయించిన రథంపై ప్రతిష్ఠించి కోలాహలంగా ఊరేగించారు.

కండలేరులో 45.876 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం 45.876 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగ కాలువకు 1,210 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 130, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 60, లోలెవల్ స్లూయిజ్‌కు120, హైలెవల్ స్లూయిజ్‌కు 140 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

శ్రీవారి సేవలో డీఎఫ్ఓ



దేవస్థాన అధికారులతో చర్చిస్తున్న డీఎఫ్ఓ చంద్రశేఖర్

రాపూరు: పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహాస్వామి స్వామిని జిల్లా అటవీశాఖ అధికారి చంద్రశేఖర్ దర్శించుకున్నారు. ఆయన్ను దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం కల్పించారు.

పెంచలకోన అడవులపై జాయింట్ సర్వే..

పెంచలకోన దేవస్థానానికి సంబంధించి భూములపై అటవీశాఖ,రెవెన్యూ అధికారులు నిర్వహించిన జాయింట్ సర్వేని మంగళవారం చంద్రశేఖర్ పరిశీలించారు. 1891 సంవత్సరంలో బ్రిటీష్ ప్రభుత్వం వెలుగొండల్లో 200 ఎకరాల భూమిని కేటాయించారు. ఆభూమిపై సర్వే చేసి అటవీశాఖ దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ సర్వే చేయాలని ఆదేశించడంతో జాయింట్ సర్వే నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. తుది నివేదికను అటవీశాఖ అధికారులు కలెక్టర్ అందజేయనున్నట్లు తెలిపారు. చైర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి, ల్యాండ్ సర్వే అధికారి ప్రసాద్, తహసీల్దార్ సుభాషిణి, ఏసీ జనార్దన్‌రెడ్డి, రేంజర్ రవీంద్రబాబు, ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థిని ప్రతిభ



విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గూడూరు: పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని స్రవంతి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో మూడవ స్థానం సాధించినట్లు పాఠశాల హెచ్ఎం మాధవిలక్ష్మి మంగళవారం తెలిపారు. కృష్ణా జిల్లా కంకిపాడులో జరిగిన స్విమ్మింగ్ పోటీల్లో బ్యాక్‌స్ట్రోక్ 50మీటర్స్ విభాగంలో మూడవ స్థానం సాధించిందని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రతిభ చూపిన విద్యార్థినిని హెచ్ఎం, పీడీ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.


కోలాహలంగా శివపార్వతుల గ్రామోత్సవం



శివపార్వతులతో గ్రామోత్సవం

సూళ్లూరుపేట: పట్టణంలోని నాగేశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి పాంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి శివపార్వతులతో గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం సాయత్రం 7 గంటలకు రథాంగ హోమం నిర్వహించిన అనంతరం కేరళ వారి వాయిద్యాలతో గ్రామోత్సవాన్ని మంగళవారం ఉదయం 8 గంటల దాకా కోలాహలంగా నిర్వహించారు.

ఇంటి వద్దకే వైద్య సేవలు



వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

సైదాపురం: ప్రజల ఇంటి వద్దకే వైద్య సేవలని మండల వైద్యాధికారి జనార్దన్‌రావు అన్నారు. మండలంలోని రామసాగరం గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్న వైద్యం కోసం ఆస్పత్రులకు పోవాల్సిన పనిలేకుండా ఇంటి వద్దకే మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.

జగనన్నతోనే సామాజిక విప్లవం



మాట్లాడుతున్న నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి

తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి

వెంకటగిరి: ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సామాజిక విప్లవం తీసుకొచ్చారని తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ సీనియర్‌నేత కలిమిలి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఎంపీటీసీలు, ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు మంగళవారం స్థానిక నేదురుమల్లి బంగ్లాలో రాంకుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి అభినందించారు. నేదురుమల్లి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా వెనుకబడిన వర్గాలకు 68 శాతం ఎమ్మెల్సీ స్థానాల్లో అవకాశం కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఏ ఎన్నికల్లో అయినా వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులతో సమన్వయంతో కలిసి పనిచేస్తామని తెలిపారు. తిరుపతి జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ జయకేతనం ఎగురవేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలనే సంకల్పంతో పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషిచేయాలన్నారు. త్వరలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ముఖ్యనాయకులతో సమావేశాలు నిర్వహించి ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. అంతకు ముందు వెంకటగిరి మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ ఎం జానకిరామయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ బి మల్లిరెడ్డి నేదురుమల్లిని కలిసి అభినందనలు తెలిపారు. డక్కిలి జెడ్పీటీసీ సభ్యురాలు కలిమిలి రాజేశ్వరి, వెంకటగిరి ఎంపీపీ టి.తనూజారెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, వెంకటగిరి ఏఎంసీ చైర్మన్ సింగంశెట్టి భాస్కర్‌రావు, నేతలు టి.శివారెడ్డి, పి రాజామణి యాదవ్, బి కృష్ణ, కౌన్సిలర్ ఏ శంకరయ్య, ధనియాల రాధమ్మ, డక్కిలి ఎంపీపీ రాజశేఖర్, సొసైటీ అధ్యక్షుడు వి.కార్తీక్‌రెడ్డి, నాగేశ్వరరావు, న్యాయవాది ఎల్ కోటీశ్వరరావు, బి రమేష్‌రెడ్డి, టి.గణేష్‌రెడ్డి, వెంకటరత్నంరాజు, తలపల మల్లి, వి బాబు, రాజేశ్వరమ్మ పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాష దినోత్సవం



బాలికల గురుకులంలో మాతృభాష దినోత్సవం



బుర్రకథతో అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

నాయుడుపేటటౌన్: మండల పరిధిలోని బిరదవాడ గ్రామ సమీపంలో ఉన్న అంబేడ్కర్ బాలికల గురుకులంలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులకు పద్యాలు, కవితలు, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు. పండితులు, కవుల చిత్రపటాలతో ప్రదర్శనలు చేసి అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ పద్మజ, వైస్ ప్రిన్సిపల్ తన్నీరు శశికళ, ఉపాధ్యాయురాళ్లు గీత, భూలక్ష్మి, సునీత పాల్గొన్నారు. అదేవిధంగా బాలుర గురుకులం పాఠశాలలో మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

మాతృభాషపై మక్కువ పెంచుకోవాలి..

చిల్లకూరు: దేశ, విదేశాలకు వెళ్లినప్పటికీ మాతృభాషను మరువకూడదని వరగలి హెచ్ఎం శివసుబ్రహ్మణ్యం తెలిపారు. వరగలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతృభాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి మాతృభాష విశిష్టతను తెలియజేశారు. అలాగే చింతవరం రేస్ పాఠశాలలో కూడా మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాలచెన్నయ్య, గుమ్మడి సుబ్బయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్స్‌పల్ అరుణ్‌కుమార్

విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

వెంకటగిరి: పట్టణంలోని విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్స్‌పల్ డాక్టర్ కె అరుణ్‌కుమార్ మాట్లాడుతూ మనసులోని భావాలను స్వేచ్ఛగా తెలిపేందుకు మాతృభాషలోనే అవకాశం ఉందని, పరాయిభాషలను గౌరవించాలని, మాతృభాషను ప్రేమించాలని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు జి యుగంధర్, పి హనుమంతరావు, వై మల్యాద్రి, ఎస్ లక్ష్మిచైతన్య, కె ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

పొదుపు సంఘాలకు ఆర్థిక భరోసా



పొదుపు మహిళలతో మాట్లాడుతున్న ఏపీడీ

సైదాపురం: పొదుపు సంఘాల మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఏపీడీ రాజు పేర్కొన్నారు. స్థానిక ఐకేపీ కార్యాలయాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఊటుకూరు, సైదాపురం గ్రామంలోని రెండు పొదుపు సంఘాల గ్రూపు సభ్యులతో నగదు ప్రవాహ క్రెడిట్ వినియోగం, నగదు ప్రవాహ అధ్యయనంపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యేకంగా పొదుపు సంఘాల బలోపేతానికి రుణ సదుపాయం కల్పించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. బ్యాంకులో తీసుకున్న రుణాల ద్వారా వారు ఎలాంటి జీవనోపాధి పొందుతున్నారనే విషయాలపై క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామన్నారు. స్త్రీనిధి, ఉన్నతి, సీఎఎఫ్ రుణాల వసూళ్లపై సమీక్షించారు. ఏపీఎంలు రాధమ్మ, శైలజమ్మ పాల్గొన్నారు.

రుణాలతో ఆర్థికాభివృద్ధి చెందాలి



జాబ్ నియామక పత్రాలను పంపిణీ చేస్తున్న పీడీ

వెంకటగిరిరూరల్: పొదుపు మహిళలు బ్యాంకు రుణాలతో వ్యాపారాల్లో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీఆర్‌డీఏ పీడీ ఏడీ జ్యోతి పేర్కొన్నారు. సోమసానిగుంట పంచాయతీలో 3వ గ్రామ సంఘం ప్రియాంక స్వయం సహాయక సంఘం సభ్యులను సందర్శించారు. ఆమె మాట్లాడుతూ మహిళాభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యాపారాల్లో రాణించేందుకు సబ్సిడీ రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకముందు పట్టణంలోని కాంపాళెం సమీపంలో ఉన్న ఐటీఐలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా శిక్షణ పూర్తిచేసుకున్న యువకులకు పరిశ్రమల్లో ఉద్యోగాల నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్‌పీఓ ఏపీఎం సింగన్న, ఏపీఎం జమున పాల్గొన్నారు.

చురుగ్గా జగనన్న ఇళ్ల నిర్మాణాలు



పోలిరెడ్డిపాళెంలో జరుగుతున్న ఇంటి నిర్మాణ పనులు

దొరవారిసత్రం: దొరవారిసత్రం మండలం పరిధిలో 13 జగనన్న కాలనీ లేఔట్లకుగాను రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్ల పథకం కింద 630 గృహాలు మంజూరు చేసింది. ఇందులో ఇప్పటివరకు 230 గృహాలు పూర్తిచేసుకుని లబ్ధిదారులు నివాసం ఉంటున్నారు. మిగిలిన గృహాలు అన్ని రూఫ్, శ్లాబ్, బేస్ లెవల్, బిలో బేస్ లెవల్ నిర్మాణాలు జరుగతున్నాయి. ఆయా ప్రాంతాల్లోని సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. మండల అభివృద్ధి అధికారులు, సంబంధిత హౌసింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు జగనన్న కాలనీల్లో పర్యటిస్తూ లబ్ధిదారులను చైతన్య పరిచి గృహాలు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటున్నారు.

13 జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు..

డీవీ సత్రంలో మండలంలోని 13 జగనన్న కాలనీల లేఔట్లకుగాను 11 జగనన్న కాలనీల్లో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ, విద్యుత్ శాఖ రూ.54లక్షలు లక్షలు వెచ్చించి ఇప్పటికే విద్యుత్ సదుపాయం కల్పించి పూర్తి స్థాయిలో తాగు నీటి వసతులు కల్పించారు. అవసరమైన కాలనీల్లో గ్రావెల్ లెవలింగ్ పనులు కూడా చేసి చదును చేశారు.